
కథ

# వడ్లగింజలో బియ్యంగింజ

డి. కామేశ్వరి



ఆదివారం సాయంత్రం ఐదు గంటల వేళ ''సినిమా కెడదాం పదండి ఏం తోచడం లేదు'' ఓ శ్రీమతి శ్రీవారితో అంది.

ఇంటాయన పేపరులో 'సుడోకు' నించి తలెత్తి ''లేడికి లేచిందే పరుగన్నట్టు'' హఠాత్తుగా ఆదివారం ఐదు గంటలకి సినిమా కెడదాం అంటే ఏ సినిమాకి టిక్కెట్టు దొరుకుతుంది'' ఎత్తిన తల మళ్లీ వంగిందిపేపరులోకి.

''మహారాజాలా దొరుకుతుంది. మనసుంటే మార్గం వుంటుంది. కొత్త రిలీజు సినిమావద్దు. కాస్త పాతబడిన దానికి హాయిగా దొరుకుతాయి టిక్కెట్లు. ముందు లేచి తయారవండి'' దబాయించింది యిల్లాలు.

''అబ్బ ఆ చెత్త సినిమాలు డబ్బిచ్చి మరీ చూడాలా – అయినా రోజుకి నాలుగు సినిమాలు తక్కువ కాకుండా టి.విలో చూపిస్తున్నా యింకేం మిగిలాయి చూడ దానికి''

''అబ్బ ఏంటండి, ఎడ్డెం అంటే తెడ్డెం అంటారు – ఎంతయినా పెద్దతెరమీద చూసినట్లుంటుందా యింట్లో టీవీలో చూస్తే – ఏ ఏడాదికో, ఓసారి బుద్ధి పుట్టి అడిగితే నా ముచ్చట తీర్చడానికన్నా సరే అనరు'' బుంగమూతి పెట్టింది యిల్లాలు.

బుంగమూతి పెట్టిన యిల్లాలు ఏ కొత్తగా పెళ్లయిన యిరవై ఏళ్ల ముద్దుగుమ్మో, పదహారేళ్ల బాలాకుమారో గాదు. రిటైరయి యింట్లో కూర్చుని 'సుడోకు'లు పూరించికుంటున్న అరవైమూడేళ్ల భర్తగారికి ఏభై ఎనిమిదేళ్ల యిల్లాలు రాజేశ్వరి.

''ఏమిటే బాబూ. ఆ దిక్కుమాలిన గుడ్డలిప్పుకు ఆడే తైతక్కలు చూడడానికి ఓ రెండొందలు తగలేసుకు వెళ్ళాలా' చిరాగ్గా అన్నాడు మూర్తి అనబడే కేశవ మూర్తి.

''గుడ్డలిప్పుకు తైతక్కలాడే సుందరాంగులే మీ మగాళ్లకి నయనానందకరం గదా'' ఓ విసురు విసిరింది యిల్లాలు.

'అవన్నీ యవ్వన వికారాల వయసులో, ఆ స్టేజి దాటి పుష్కరం అయిందిలే. అమ్మా తల్లీనో ఏ పక్కింటి పిన్నిగారితో వెళ్లి నన్నిలా వదిలేయ్ నీకు పుణ్యం వుంటుంది..'' చిరాగ్గా అన్నాడాయన.

''ఆ దిక్కుమాలిన 'డోకులు' ప్రతిపేపర్లో తగలెడ్తున్న వాళ్ళకి బుద్ధిలేదు. మాట పలుకు లేకుండా బెల్లం కొట్టిన రాయిలా బిగుసుకుపోయి ఆ అంకెలు నింపడమే పుణ్యం పురుషార్థంలా రోజంతా నాలుగు పేపర్లు పట్టుకు అతుక్కుపోవడం, లేస్తారా లేవరా – వాదులాటమాని తయారవండి లేదంటే నేనొక్కర్తినే పోతాను'' బెదిరించింది యిల్లాలు.

''అమ్మా బతికించావు తల్లీ. హాయిగా నీ పాటికి నీ ఇష్టం నా పాటికి నా యిష్టం అంటూ నీ స్వాతంత్ర్యం ప్రకటించేశావు చూడు. ఇంక ఆ మాట మీద నిలబడి నీ యిష్టం వచ్చిన చోటికి హాయిగా తిరిగి రాపో. కావలిస్తే నీ వొచ్చేవేళకి రైస్ కుక్కరు మీట నొక్కేసి అన్నం వండేస్తాను వేడిగా..''

''అబ్బే అంతకష్టం వద్దు. వేలికి ఎందుకు పనిచెప్పడం... హాయిగా సుడోకు చేసుకోండి. పెళ్లాం ముచ్చటతీర్చని మొగుడు, కాపుకాయని చెట్టువున్నా లేక పోయినా ఒకటే...'' కోపంగా అంది యిల్లాలు.

''ఓసి నీ అఘాయిత్యం కూల – సినిమాకి తీసికెళ్లనంత మాత్రాన మొగుడున్నా లేక పోయినా ఒకటే అనేటంత దూరానికి వచ్చేసారు మీ ఆడవాళ్లు... అనేవన్నీ అంటూ ఏదో మగాళ్లు రాసిరంపాన పెడ్తున్నట్టు గగ్గోలు.. 'మొగుడ్ని కొట్టి మొగసాల ఎక్కడం' అంటే

యిదే గాబోలు....''

''ఆపండిక, సినిమాకి రమ్మంటే యింతగోల... '' విసురుగా వెళ్లిపోయిందావిడ  మరో పది నిమిషాలలో చీర సింగారించుకుని వెడుతున్న రాజేశ్వరిని చూస్తే... మనసులో కాస్త ఆశ్చర్యపడ్డారాయన. పెళ్ళయ్యాక మొదటిసారి ఆవిడ ఒంటరిగా వెళ్లిందన్నది తట్టాక పోనీలే ఆవిడ తననిబ్బంది పెట్టకుండా ఆవిడ సరదాలు ఆవిడని తీర్చుకోని... అనుకున్నాడా భర్త గారు.

***

సినిమానించి చాలా ఉషారుగా వచ్చింది రాజేశ్వరి. ''మంచి సినిమా మిస్ అయి పోయారు'' విలాసంగా ఓ చూపువిసిరి లోపలికెళ్లిపోయింది. 'ఓ. భోం చేశారన్న మాట. అంతేలెండి. మగాళ్ల కోసం ఆడవాళ్లు ఎదురుచూస్తూ ఆగాలి కాని పెళ్లాల కోసం వేచే మొగుళ్ళు ఎవరు!'' నిష్ఠూరంగా అంది.

''చక్కగా సినిమా చూసొచ్చి పైగా దెప్పడాలొకటి. నేను ఎనిమిది గంటలకల్లా తింటానని తెలీదా. నీలా ఈ చిరుతిండి ఆ చిరుతిళ్లు తినని తెలుసుగా... చద్ది కూడు తిన్నమ్మ మొగుడాకలి ఎరగదన్న సామెతుంది గదా..'' ఆయన ఉక్రోషంగా అన్నాడు.

''ఏం చక్కగా మిమ్మల్ని సినిమా చూడద్దన్నానా – చిరుతిళ్లు తినద్దన్నానా. సరే లెండి.. యివాళ నేనొక్కర్తినే సినిమాకి వెళ్లడం ఓ మంచి సరదా అనుభవం సుమండీ –'' స్టూలు జరుపుకుని ఆయన పడకకుర్చీ దగ్గరగా కూర్చుని చాలా హుషారుగా అంది వయ్యారాలు పోతూ – ఆవిడ కులుకులు ఓరకంటా చూసీ చూడనట్టు చూసి ఏం మాట్లాడలేదు – అడగకపోయినా తనే చెప్తుంది అని తెలిసి – ''ఏమిటి, ఎందుకు' అనడిగితే మీ సొమ్మేం పోతుందా. సినిమాకెళ్ళానని కుళ్లు మీకు'' అంది నవ్వి.

''నిజంగా, మీరు రాకుండా ఒక్కర్తిని వెళ్లడం బాగుంది సుమండీ, యిన్నాళ్లు మిమ్మల్ని బతిమిలాడ్తూ, రానంటే అలుగుతూ వెర్రి మొగంలా వుండిపోయాను – ఈ తెలివి ముందేవుంటే ఎంత బాగుండేదో – '' ఆయన్ని ఊరిస్తున్నట్లుంది.

''పోనీలే యిప్పటికన్నా గ్రహించావుగా ... యింకేం నీ యిష్టం వచ్చినట్లు ఊరేగింకో'' ఉడుకు మోత్తనం ధ్వనించిందా గొంతులో.

''దీనికే వుడుక్కోకండి మరి. యింకా నే చెప్పడం మొదలు పెట్టలేదు – అవును గాని ఓ మాట చెప్పండి ... నన్ను చూసిన వాళ్లేం అనుకుంటారు చెప్పండి.''

అర్థం కానట్లు చూశాడాయన – మళ్లీ రాజేశ్వరి చిలిపిగా ''నేనెన్నేళ్ళ దానిలా కనిపిస్తాను చెప్పండి'' వయ్యారాలు పోయింది. ఆవిడ కులుకులు చూసి చిరాగ్గా ''ఏమిటీ నీ గోల, కులికింది చాలు చెప్పు...'' అన్నారాయన విసుగ్గా.

''అబ్బ చెప్పండీ... అందరూ నీవు జుత్తుకు రంగేసుకుంటే నలభై ఏళ్ల దానిలా వున్నావంటారు మా వాళ్లంతా... నీ మొహంలో వయసే కనపడదు... అంటు న్నారు గదా''

''ఎవరా అన్నది... రంగేసుకున్నంత మాత్రాన వయసేం దాగదు....''

''అబ్బ మీరు రంగేసుకోరుగా అందుకే మీకు నన్నుచూస్తే అసూయ, ముసలి మొగుడి పడుచు పెళ్లాం అనుకుంటారని నేను వేసుకున్నప్పుడల్లా ఆ వయసులో సింగారాలెందుకు, అని దెప్పేవారు.''

''ఏమిటీ గోల, సందర్భం లేని యీ వాగుడేమిటి – సినిమాకి వెళ్లి ఏదో ఊడ బొడ్చిన ఘనకార్యం చేసిన దానిలా యీ ఉపోద్ఘాతాలు ఏమిటి–''

''అబ్బ వినండి. సినిమాకెళ్లానా... మీ గోలతో ఆలస్యంగా బయలుదేరాను. సినిమా మొదలెట్టేశారు. నా సీటు పక్కన యిటు అటు మగాళ్లు... ఆ వుంటే నాకేం.. అమ్మమ్మ అయిన నేనేం చిన్నదాన్నా మగాళ్లుంటే. నాకేం, నా కొడుకో తమ్ముడో అనుకుంటూ హాయిగా కూర్చున్నా...'' కుతూహలంగా వింటున్న ఆయన మొహంలో రంగులు మారాయి. యింకేం చెప్తుందోనన్నట్లు ఆరాటంగా ఎదురు చూశారాయన.

''ఇటు పక్కనున్న ఆయన పాపం పెద్దమనిషే.... కాస్త వదిగి కూర్చున్నాడు ఎడం వైపున్నాడు చూడండి. కాస్త కుర్రకారు – అంటే ఏ ముప్పైముప్పై ఐదో వుండచ్చు.... నే కూర్చున్న దగ్గిర నుంచి నా వైపు దొంగ చూపులు మొదలు



## కథాకళి

# ఎండమావుల జీవితం

'ఈ ద్రోహికి మరణశిక్ష విధిస్తున్నాను. చెరసాలలో వేసి ఆకలితో మల మల మాడ్చి చంపండి' ఆగ్రహంగా ఆజ్ఞాపించాడు మహారాజు విక్రమవర్మ.

'చిత్తం ప్రభూ' అంటూ భూమయ్యను తీసుకుని చెరసాలవైపు కదిలారు సైనికులు.

భూమయ్య ఒక గజదొంగ. దానికి తోడు కొన్ని సిద్ధ విద్యలు కూడా నేర్చుకున్నాడు. గంటల తరబడి నీళ్లలో దాక్కోగలగడం, ఏ పట్టూ లేకున్నా పైకి పాకగలగడం, ఏమీ తినకుండా రోజుల తరబడి ఉండగలగడం వాటిలో కొన్ని. దాంతో అనేక ఏళ్ల పాటు ప్రజలను గడగడలాడించి, భటులను ముప్పుతిప్పలు పెట్టి ఎట్టకేలకు మొన్ననే పట్టుబడ్డాడు.



రాజాజ్ఞ మేరకు భూమయ్యను భటులు చెరసాలలో వేశారు. అన్నం, నీళ్లు ఏమీ ఇవ్వకుండా మాడ్చడం మొదలు పెట్టారు. రోజులు గడుస్తున్నాయి. కానీ భూమయ్యలో ఏ మార్పూ లేదు. అతడు ఆకలితో హాహాకారాలు చేయడం లేదు. అన్నం పెట్టాల్సిందిగా ప్రాధేయ పడడం లేదు. అతని ఆరోగ్యం ఏమాత్రం క్షీణించడం లేదు. ఇప్పుడప్పుడే చనిపోయే లక్షణాలు ఏమాత్రం కనిపించడం లేదు. నెల రోజులు గడచిపోయాయి.

'ఆ గజదొంగ భూమయ్యకు మేం వేసిన మరణశిక్ష అమలైందా? అతడు చనిపోయాడా?' అడిగాడు రాజుగారు ఒకరోజు అకస్మాత్తుగా!

'లేదు రాజా. భూమయ్యకు మేం ఏమీ పెట్టడం లేదు. అయినా అతడు ఆరోగ్యంగా ఉన్నాడు. ఇప్పుడప్పుడే చనిపోయే లక్షణాలు ఏమాత్రం కనిపించడం లేదు' గజగజలాడుతూ చెప్పారు భటులు.

'నా ఆజ్ఞ అమలు కాకపోవడమా? ఇదేం చిత్రం?' సాలోచనగా మంత్రి వైపు చూశాడు మహారాజు.

'రాజా! మీ ఆదేశానికి చిన్న సవరణ చేస్తే భూమయ్య వారం రోజుల్లో చనిపోవడం ఖాయం' విషయం గ్రహించిన మంత్రి వివరించాడు. సరే అన్నాడు రాజు.

'భటులారా! పంచ భక్ష్య పరమాన్నాలు వడ్డించిన విస్తరిని రోజూ తీసుకెళ్లి భూమయ్య గది ముందు పెట్టండి. జాగ్రత్త సుమా! ఆ వంటకాల వాసనలు మాత్రమే భూమయ్యకు సోకాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ పదార్థాలు అందకూడదు' అని ఆదేశించాడు మంత్రి.

ఆశ్చర్యం! అన్ని రోజులూ ఆరోగ్యంగా ఉన్న భూమయ్య వారం రోజుల్లో ఆకలితో కుంగి కృశించి మరణించాడు!

***నీతి:*** భూమయ్య చేసింది అదే. ఆహారం ఇవ్వరని భూమయ్యకు ముందే తెలుసు. అందుకే తన సిద్ధ విద్యను ఉపయోగించి ఆకలిని తట్టుకోగలిగాడు. ఎప్పుడైతే కళ్లముందు పంచభక్ష్య పరమాన్నాలు కనిపించాయో అతడిలో ఆకలి భయంకరంగా పెరిగిపోయింది. ఇక తట్టుకోవడం, అణచుకోవడం అతని వశం కాలేదు. ఏదైనా సరే. మనకు అందకపోతే ఏ సమస్యా లేదు. అది అందదని స్పష్టంగా తెలిస్తే అందిన దానితోనే తృప్తిగా ఉండడం నేర్చుకుంటాం. అందీ అందనిదానితోనే అసలు సమస్యంతా! ఇలాంటివే మనల్ని ఉరికించి, ఊరించి బొక్కబోర్లా పడేస్తాయి. మనిషి జీవితంలో ఇలాంటి మృగతృష్ణలే ఎక్కువ. ఎండమావుల్ని ముందే, దూరం నుంచే గుర్తించడమే జీవితమంటే!

**– తిగుళ్ళ కృష్ణమూర్తి**

పెట్టాడు. మొదట ఏమిటి కాలేజీ కుర్రపిల్లని చూసినట్లు చూస్తున్నాడని చిరాకనిపించినా తరువాత... ఏదో గమ్మత్తుగా బాగానే వుందనిపించింది. కించిత్తు గర్వమూ అనిపించింది సుమండీ... నేను అమ్మమ్మలా కాక ఆంటీలా వున్నాను గాబోలు, పురుషపుంగవుడిని ఆకర్షించే అందం యింకా వుందన్న మాట అనుకోగానే గర్వంగా అనిపించింది. 'పెరటిచెట్టు వైద్యానికి పనికి రాదన్నట్టు' యింటి మొగుళ్లు పెళ్లాలని ముసలమ్మలా తీసిపారేస్తారుగదా... అలాంటప్పుడు పరాయి మగాడు దొంగచూపులు చూడడం ఓ ఆడదానికి కించిత్తు ఆనందమే కలిగిస్తుందిగా..''

నవ్వుతూ అంది ఆ యిల్లాలు. వింటున్న భర్తగారి మొహంలో హావభావాలు సెకనుకోసారి మారుతున్నాయి. ''సిగ్గు లేకుండా, మనవల నెత్తిన దానివి, ఓ కుర్రవెధవ నిన్ను దొంగ చూపులు చూసాడని, చాలా సంబరంగా చెప్పడం కూడానా'' కరకుగా ధ్వనించిందా గొంతు. ఆ కోపానికి బెదరకుండా ''మహా బాగుంది నాకెందుకు సిగ్గు... నేనం తప్పుడు పని చేశానా... ఎవడో చూస్తే నా తప్పా.. అందంగా వున్నాని చూసుంటాడు. నేనో అమ్మమ్మనని అతనికెలా తెలుస్తుంది..'' విలాసంగా అంది.

''ఇంతే అనుకుంటున్నారా... తరువాత ఏం జరిగిందో చెప్పనా... చెపితే ఉడుక్కుంటారు.''

భర్తగారి మొహంలో కొత్తరంగులు వచ్చి చేరాయి. అడగడానికి అహం అడ్డు వచ్చి ఆవిడ చెప్పబోయే మాట కోసం అసహనంగా ఎదురు చూశాడాయన.

''ఇంటర్వెల్లో లైట్లు వెలిగాక నా వైపుచూశాడు. ఫరవాలేదు అంటే బాగానే వుందనుకున్నాడు గాబోలు – బైటికెళ్లి రెండు కూల్ డ్రింకులు తెచ్చాడు. ఒకటి నాకిచ్చి 'తీసుకోండి ఆంటీ' అన్నాడు. వద్దన్నాను. బలవంతపెడితే తీసుకున్నాను..'' లైటారాక వెనకనుంచి చెయ్యి వేశాడు. అహ నా భుజం మీద కాదు కుర్చీ మీదేలెండి... ఆ తరువాత కాలు తగిలింది. పాపం కావాలని తగిల్చి వుండడులెండి. మనిషన్నాక కదలక మెదలక ఎలా కూర్చుంటాడు. సినిమా అయిపోయిందా.. ఆంటీ మీరెక్కడి వెళ్లాలి రండి, ఈ రాత్రి వంటరిగా వెడతారా, నా బైక్ మీద దింపేస్తాను అన్నాడు నవ్వుతూ.

అమ్మో అలా అనగానే భయం వేసింది సుమా...''

''ఏం పళ్లికిలించుకుంటూ మురిసిపోయావుగా... భయమెందుకు స్కూటరెక్కి చక్కగా రావల్సింది.'' పళ్ల బిగువున అన్నాడాయన.

''నిజంగానే కాసేపు స్కూటరు ముచ్చట తీర్చుకుంటే బాగుండు అనిపించినా బాబోయ్ ఎవరన్నా చూస్తే అనిపించింది..''

''అంటే ఎవరు చూడకపోతే ఎక్కేద్దువన్న మాట...'' ఉక్రోషం ధ్వనించింది ఆ గొంతులో.

''ఊరికే అన్నా... ఎక్కితేనేమిటి పరాయి మగాడి స్కూటరు మీద –'' కులుకులు పోతూ అంది.

''ఏమో బాబూ యిదే చెప్తుతున్నా – మీరొచ్చినా రాకపోయినా నాకు ఏదన్నా సినిమా చూడాలనిపిస్తే వంటరిగా వెళ్లే ధైర్యం వచ్చేసింది. ఇక మీదట మిమ్మల్ని అడగనే అడగను...'' నిష్ఠూరంగా అంటూ లోపలికి వెళ్లిపోయింది.

***

''ఏమిటొదినా, రెండు సినిమాలకెళ్లేసరికి నాతోడు అవసరం లేకుండా పోయిందా. అన్నయ్యగారు వచ్చేసరికి నన్ను పక్కకి తోసేసారు–'' పక్కింటి సావిత్రి హాస్యం ఆడింది – రాజేశ్వరి కొత్తపెళ్లి కూతురిలా సిగ్గుపడింది. తరువాత కొంటెగా చూస్తూ ''మా యిద్దరి మధ్య నీవెందుకమ్మ తల్లీ పానకంలో పుడకలాగ–''

''బాగానే వుంది ముది వయసులో మీ ముచ్చట్లు ...'' సావిత్రి నవ్వింది.

''ముది వయసేమిటి. అరవైలు, ఏభయిలు మదివయసేం గాదు. మధ్య వయసు ఈ రోజుల్లో. అయినా మరీ చోద్యం గాకపోతే మొగుడితో సినిమా కెళ్ల డానికి ఏ వయసయితేనేం–''

''అవును మరి. అందుకే గాబోలు అన్నయ్య గారు, ఈ అందాల పడుచు పెళ్లాన్ని ఎవడేం చేస్తాడోనని భయపడి వెంటపడ్డారు'' యిద్దరూ మనసారా నవ్వుకున్నారు.

★


చిరునామా:

డి.కామేశ్వరి,

407 తిరుమల అపార్ట్‌మెంట్,

హిమాయత్‌నగర్, హైదరాబాద్ –29

సెల్: 92473 31446